జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
సోమవారం 13, ఏప్రిల్ 2026 www.prajajyothinews.com పేజీలు :10

## చేపల వేటకు వెళ్లిన ఇద్దరు చెరువులో పడి మృతి





కోటపల్లి, ఏప్రిల్ 12(ప్రజా జ్యోతి):కోటపల్లి మండల పరిధిలోని నాగ్ సాన్ పల్లి చెరువులో చేపల వేటకు వెళ్ళి బార్వాద్ గ్రామానికి చెందిన ఇద్దరు మృతి చెందారు , మొన్న శుక్రవారం రోజున సాయంత్రం బార్వాద్ నుండి చేపల వేటకని ఇంట్లో చెప్పి చాకలి అంజయ్య వయసు 45 తండ్రి పేరు నర్సయ్య, దోమ పాండువయసు 42తండ్రి పేరు బాబు, ఇద్దరు ఇంటి నుండి వెళ్ళగా రెండు రోజుల నుండి ఇంటికి రాకపోవడంతో అనుమానంతో కుటుంబ సభ్యులు ఆదివారం రోజున ఉదయం 8గంటల సమయంలో నాగ్ సాన్ పల్లి చెరువు వద్దకు వెళ్ళి చూడగా ఇద్దరు నీటిలో శవాలుగా తేలుతూ కనిపించారు ఇట్టి విషయం కోట్ పల్లి పోలీస్ వారికి తెల్పడంతో గ్రామస్తుల సహాయంతో వారిని నీటిలో నుండి తీసి చాకలి శ్రీకాంత్ ఫిర్యాదు మేరకు పంచనామా చేసి కేసు నమోదు చేయడం జరిగినది పోలీసులు తెలిపారు.



# శిల్పా అక్రమ వెంచర్‌పై

# చర్యలు శూన్యం!

- నోటీసుల పేరుతో అధికారుల కాలయాపన
- కౌన్సిలర్ల ఫిర్యాదులను చెత్తబుట్టలో వేసిన అధికారులు
- మొద్దు నిద్రలో మున్సిపల్ అధికారులు
- అదును చూసి కుచ్చుటోపీ పెడుతున్న శిల్పా వెంచర్ నిర్వాహకులు




శామీర్ పేట్,ఏప్రిల్ 12,(ప్రజాజ్యోతి)అక్రమ వెంచర్లపై ఉక్కుపాదం మోపుతామని ఆర్భాటంగా ప్రకటించిన అధికారులు క్షేత్ర స్థాయిలో మాత్రం చేతులు ముడుచుకుని కూర్చున్నారు. మూడుచింతలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఉద్దెమర్రి వార్డులో సర్వే నంబర్ 96లో 'శిల్పా ఇన్ఫ్రా టెక్' సంస్థ నిర్వహిస్తున్న 'విల్లింగ్ ఉడ్స్' ప్రాజెక్టుపై అధికారులు కేవలం నోటీసులకే పరిమితమయ్యారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఎటువంటి హెచ్ఎండీఏ లేదా మున్సిపల్ అనుమతులు లేకుండా సుమారు 100 ఎకరాలకు పైగా వ్యవసాయ భూమిలో ఈ అక్రమ వెంచర్ వెలిసింది. నిబంధనలను గాలికి వదిలేసి భారీ ఎత్తున చెట్లు నరికేస్తూ, పర్యావరణానికి హాని కలిగిస్తూ నిర్మాణాలు చేపడుతున్నారు. ఆకర్షణీయమైన ప్రకటనలతో ప్రజలను నమ్మిస్తూ

## మూర్తుజాగూడ గోదాంలో అక్రమ

# పీడీఎస్ బియ్యం గుట్టురట్టు



### -సివిల్ సప్లైస్ దాడులు 155 క్వింటాళ్ల బియ్యం, మూడు వాహనాలు సీజ్

మొయినాబాద్, ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి): రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని మూర్తుజాగూడ వర్డ్ లోని పీడీఎస్ బియ్యం అక్రమ నిల్వ, రవాణా వ్యవహారం అధికారుల దాడులతో వెలుగులోకి వచ్చింది. డిప్యూటీ తహసీల్దార్ వై. రామకృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సివిల్ సప్లైస్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఉ టాస్క్ ఫోర్స్ టీమ్-5 అధికారులు శనివారం ఉదయం ప్రత్యేక తనిఖీలు చేపట్టారు.విశ్వసనీయ సమాచారం ఆధారంగా ఉదయం 11 గంటల సమయంలో గోదాముపై ఆకస్మికంగా దాడి చేసి తనిఖీ చేయగా, అక్కడ మూడు సరుకు వాహనాలు సిద్ధంగా ఉన్నట్లు

## ఉప్పల్ మినీ శిల్పారామంలో సాంస్కృతిక కార్యక్రమాలు

- అలరించిన కర్ణాటక గాత్ర కచేరి భరతనాట్యం



## స్పోర్టింగ్ క్లబ్ గ్రౌండ్ అభివృద్ధికి చర్యలు

- కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్



బోయిన్ పల్లి, ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి): కంటోన్మెంట్ నియోజకవర్గంలోని బొల్లారం సదర్ బజార్ జూనియర్ కాలేజీ ప్రాంగణంలో ఉన్న బొల్లారం స్పోర్టింగ్ క్లబ్ గ్రౌండ్‌ను ఆదివారం కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ సందర్శించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే

# శిల్పా అక్రమ వెంచర్‌పై చర్యలు శూన్యం!

**-నోటీసుల పేరుతో అధికారుల కాలయాపన**

**- కౌన్సిలర్ల ఫిర్యాదులను చెత్తబుట్టలో వేసిన అధికారులు**

**- మొద్దు నిద్రలో మున్సిపల్ అధికారులు**

**- అదును చూసి కుచ్చుటోపీ పెడుతున్న శిల్పా వెంచర్ నిర్వాహకులు**











**శామీర్ పేట్,ఏప్రిల్ 12,(ప్రజాజ్యోతి)**
అక్రమ వెంచర్లపై ఉక్కుపాదం మోపుతామని ఆర్భాటంగా ప్రకటించిన అధికారులు క్షేత్ర స్థాయిలో మాత్రం చేతులు ముడుచుకుని కూర్చున్నారు. మూడుచింతలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఉద్దెమర్రి వార్డులో సర్వే నంబర్ 96లో 'శిల్పా ఇన్ఫ్రా టెక్' సంస్థ నిర్వహిస్తున్న 'విల్లింగ్ ఉడ్స్' ప్రాజెక్టుపై అధికారులు కేవలం నోటీసులకే పరిమితమయ్యారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ఎటువంటి హెచ్ఎండీఏ లేదా మున్సిపల్ అనుమతులు లేకుండా సుమారు 100 ఎకరాలకు పైగా వ్యవసాయ భూమిలో ఈ అక్రమ వెంచర్ వెలిసింది. నిబంధనలను గాలికి వదిలేసి భారీ ఎత్తున చెట్లు నరికేస్తూ, పర్యావరణానికి హాని కలిగిస్తూ నిర్మాణాలు చేపడుతున్నారు. ఆకర్షణీయమైన ప్రకటనలతో ప్రజలను నమ్మిస్తూ కోట్లాది రూపాయల వ్యాపారం సాగిస్తున్నా, అధికారులు కేవలం 'షోకాజ్' నోటీసులతో కాలయాపన చేయడం గమనార్హం.

**అమ్మేవారికి కాసులు.. కొనేవారికి కష్టాలు!**
మూడుచింతలపల్లి లో అక్రమ వెంచర్లు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. దీంతో ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతోంది. వారిపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. దీంతో వ్యాపారులు భూములను కొనుగోలు చేసి అనుమతులు లేకుండానే ప్లాట్లుగా చేసి విక్రయిస్తున్నారు. ప్లాట్లు అమ్మేవారికి కాసులు కురిపిస్తున్నా.. ప్లాట్లు కొనేవారికి వారికి మాత్రం కష్టాలు తప్పడం లేదు. అక్రమ లే అవుట్లకు అడ్డుకట్ట వేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**కౌన్సిలర్ల ఫిర్యాదులను చెత్తబుట్టలో వేసిన అధికారులు :**
అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన 8వ వార్డు కౌన్సిలర్ లత వెంకటేశం, 9వ వార్డు కౌన్సిలర్ పెద్దిరెడ్డి శ్రీలత వెంకట్ రెడ్డి, 21వ వార్డు కౌన్సిలర్ రాజిగళ్ళ లత భూపాల్ స్వయంగా మున్సిపల్ కమిషనర్ పవన్ కుమార్‌కు ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోయింది. అధికార పార్టీ ప్రజా ప్రతినిధులే స్వయంగా రంగంలోకి దిగి అక్రమాలను ఎత్తిచూపుతున్నా, టౌన్ ప్లానింగ్ అధికారులు విచారణ పేరుతో కాలయాపన చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**మొద్దు నిద్రలో మున్సిపల్ యంత్రాంగం :**

నోటీసులు జారీ చేసి మూడు రోజుల్లోగా సమాధానం చెప్పాలని గడువు విధించినా, సదరు సంస్థ నుండి ఎటువంటి స్పందన లేకపోయినా అధికారులు 'జెసిబి'లను ఎందుకు రంగంలోకి దించడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. గతంలో తెలంగాణ మున్సిపాలిటీ చట్టం 2019 ప్రకారం అక్రమ కట్టడాలను కూల్చివేస్తామని ప్రగల్భాలు పలికిన అధికారులు, ఇప్పుడు ఎవరి ఒత్తిడికి తలొగ్గి మౌనం వహిస్తున్నారో అర్థం కావడం లేదు.

**పెట్టుబడిదారులకు ముప్పు.. అధికారులదే బాధ్యత! :**
అనుమతులు లేని వెంచర్లలో పెట్టుబడులు పెట్టి భవిష్యత్తులో ప్రజలు ఇబ్బందులు పడితే దానికి మున్సిపల్ యంత్రాంగమే బాధ్యత వహించాల్సి ఉంటుంది. భారీ గేట్లు, బోర్డులు చూసి మోసపోవద్దని హెచ్చరిస్తున్న అధికారులు, ఆ అక్రమ నిర్మాణాలను మాత్రం కళ్ళముందే కొనసాగనివ్వడం విడ్డూరంగా ఉంది. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి, ఈ అక్రమ వెంచర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ భూములను, పర్యావరణాన్ని కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

# ఇంటర్మీడియట్ ఫలితాల్లో సత్తా చాటిన 'స్ఫూర్తి' విద్యార్థులు












**మేడ్చల్, ఏప్రిల్ 12 (ప్రజాజ్యోతి):** ఇంటర్మీడియట్ ఫలితాల్లో మేడ్చల్ పట్టణంలోని స్ఫూర్తి జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలను సాధించి సత్తా చాటారు. మొదటి సంవత్సరం ఎంపీసీ గ్రూపులో ఎం. డి. సమ్రీన్ 470 మార్కుల గాను 466 మార్కులు, మొదటి సంవత్సరం బైపిసి గ్రూపులో నైలా ఫాతిమా 440 మార్కులకు గాను 435 మార్కులు, సిఇసి మొదటి సంవత్సరం గ్రూపులో సాక్షి కుమారి 500 మార్కుల గాను 491 మార్కులు సాధించి మేడ్చల్ పట్టణంలో మొదటి స్థానాల్లో నిలిచారు. ద్వితీయ సంవత్సరం బైపిసి గ్రూపులో తనిషా పర్వీన్ 1000 మార్కులకు గాను 992 మార్కులు, ద్వితీయ సంవత్సరం ఎంపీసీ గ్రూపులో తాటికొండ శ్రీలక్ష్మి 1000 మార్కులకు గాను 981 మార్కులు, ద్వితీయ సంవత్సరం ఎంపీసీ గ్రూపులో మనీష్ కుమార్ 1000 మార్కులకు గాను 981 మార్కులు, ద్వితీయ సంవత్సరం సీఈసీ గ్రూపులో కాజల్ 1000 మార్కులకు గాను 972 మార్కులు సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులను కళాశాల యాజమాన్య సభ్యులు శాలువాలతో సత్కరించి అభినందించారు. మేడ్చల్ పట్టణంలో ప్రతి సంవత్సరం ఉత్తమ ఫలితాలను సాధిస్తూ స్ఫూర్తి జూనియర్ కళాశాల ప్రతి సంవత్సరం ముందంజలో ఉంటుందని కళాశాల యాజమాన్య సభ్యులు తెలిపారు. కళాశాల అధ్యాపకులకు, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ





కార్యక్రమంలో కళాశాల యాజమాన్య సభ్యులు మంజుల ప్రకాష్, కమలాకర్ రెడ్డి, దేవరాజ్, గణేష్, రామ్ శంకర్, సత్యనారాయణ, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు

## ఎర్రకుంట స్మశాన వాటిక నూతన కమిటీకి సన్మానం



**ఉప్పల్ ఏప్రిల్ 12 ప్రజాజ్యోతి** ఎర్రకుంట హిందూ స్మశాన వాటిక నూతన కమిటీకి అధ్యక్షుడిగా శ్రీమూర్తి నాగరాజు ప్రధాన కార్యదర్శిగా ఎడ్ల కార్తీక్, కోశాధికారిగా కొమ్మగాళ్ల కౌశిక్కు ఎన్నికయ్యారు నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు టిఆర్ఎస్ నాయకులు బారాస రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ ను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను సాయిజన్ శేఖర్ శాలువాలతో సత్కరించడం జరిగింది ఎర్రగుంట హిందూ స్మశాన వాటికను వైకుంఠధామం చేయడానికి మూడు కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించినట్లు తెలియజేశారు. ఇప్పటికే కోటి రూపాయలతో కాంపౌండ్ వాల్ లోపల సిమెంట్ రోడ్లు వేయించడం జరిగిందని అలాగే వీధి దీపాలు ఏర్పాటు చేయడం జరిగిందని కొత్తగా మరో 50 లక్షల రూపాయలతో స్నానాల గదులు కొత్త బర్నింగ్ ప్లాట్ఫారం నిర్మిస్తున్నట్లు తెలియజేయడమైనది ఈ కార్యక్రమంలో బందెల మనోజ్, సందీప్, బొడ్డు శివ, విష్ణు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## ఉప్పల్ మినీ శిల్పారామంలో సాంస్కృతిక కార్యక్రమాలు

### - అలరించిన కర్ణాటక గాత్ర కచేరి భరతనాట్యం



**ఉప్పల్ ఏప్రిల్ 12 ప్రజాజ్యోతి** ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం సాత్విక స్కూల్ అఫ్ కర్నాటిక్ వోకల్ అండ్ భరతనాట్యం డాన్స్ స్కూల్ గురువు కమల నేమాని డాక్టర్ సత్య నేమాని శిష్యబృందం కర్ణాటక గాత్ర కచేరి భరతనాట్య ప్రదర్శన ఎంతగానో అలరించాయి. కర్ణాటక గాత్ర కచేరి లో గీతం, స్వరజతి, వర్ణం, పలుకే బంగారమాయెనా, శారదా అష్టకం పాటలను శ్రేయ, గాయత్రీ,అర్చితా వేదం సంహిత జీవిక, ధీరజ్, ఆరాధ్య, లాస్య మొదలైన వారు ఆలపించారు. భరతనాట్య ప్రదర్శనలో పుష్పాంజలి, గణపతి గణపతి, తీస్ర అలరిపు, శ్యామల మీనాక్షి, గణపతి కౌతం , వందేమాతరం, ముద్దుగారే యశోద, అలరులు కురియగా మొదలైన అంశాలను రాగిణి, వినిష, సద్విక, నందిని, బ్రహ్మిని, వేదసంహిత, సౌమ్య, నిత్య, వైష్ణవి, వందిత మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

## తోటి మెహతార్ కమ్యూనిటీ సంఘం 12వ వార్షికోత్సవం ఘనంగా



**బోయిన్ పల్లి, ఏప్రిల్ 12. (ప్రజా జ్యోతి):** తెలంగాణ తోటి ఓ మెహతార్ కమ్యూనిటీ సంఘం 12వ వార్షికోత్సవాన్ని ఆదివారం బొల్లారం కొత్త బస్తీ కమ్యూనిటీ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నిర్వాహకుల ఆహ్వానం మేరకు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమం ప్రారంభంలో ఎమ్మెల్యే డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలు ప్రతి ఒక్కరికీ మార్గదర్శకమని పేర్కొన్నారు. దళితుల హక్కులు, సమానత్వం కోసం అంబేద్కర్ చూపిన మార్గంలో నడుస్తూ సామాజిక చైతన్యాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తున్న తోటి ఓ మెహతార్ కమ్యూనిటీ సంఘం సభ్యులను ఎమ్మెల్యే అభినందించారు. సమాజ అభివృద్ధికి విద్య, ఐక్యత ముఖ్యమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సింహన్ కన్నన్, కదిర్వన్, వేణుగోపాల్ రెడ్డి, రామ్, బాలరాజు, ప్రేమ్ కిరణ్, శ్యామ్, అమర్ తదితరులు పాల్గొన్నారు.

# సమానత్వం సామాజిక న్యాయం ఉప్పల్ డిగ్రీ కళాశాలలో సమీక్ష రాష్ట్ర స్థాయి పోటీలు





**ఉప్పల్ ఏప్రిల్ 12 ప్రజాజ్యోతి** ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భారతరత్న డా. బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా రేపు సమానత్వం, సామాజిక న్యాయ సదస్సు జరుగుతుంది. డా. బిఆర్ అంబేద్కర్ రాసిన కులనిర్మూలన (ూఅఅఱ్రఅశ్రీఫ్ఱశీఅ శీట ఝ్ఱర్వ ) అనే పుస్తకం సమీక్ష రాష్ట్రస్థాయి పోటీలు జరుగనున్నాయి. రాజనీతి శాస్త్ర విభాగాధిపతి పి. విజయ్ కుమార్, ఎన్ఎస్ఎస్ కార్యక్రమ అధికారి జల్దా విశ్వనాథ్ కుమార్ కార్యక్రమాన్ని సమన్వయం చేయనున్నారు. ముఖ్యాతిథిగా ప్రముఖ సామాజిక ఉద్యమకారిణి, కవయిత్రి, రచయిత్రి జూపాక సుభద్ర విచ్చేసి రాష్ట్రస్థాయి పుస్తక సమీక్ష పోటీలకు న్యాయ నిర్ణేతగా వ్యవహించనున్నారు. అనంతరం ఆమె "మౌనం నుండి ప్రతిఘటన వైపు: మహిళలు కుల నిర్మూలన" అనే అంశం పై, గౌరవ అతిథి, మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డా. బండి రాజు "ప్రజాస్వామ్యం సామాజిక న్యాయం కోసం అంబేద్కర్ ప్రణాళిక"అనే అంశం పై ప్రసంగించనున్నారని సభాధ్యక్షులు ప్రిన్సిపాల్ డా. కె. విజయ్ కుమార్ తెలియ జేశారు. విజేతలైన విద్యార్థులకు ఆకర్షణీయమైన బహుమతులు గలవని సమన్వయ కర్తలు విజయ్ కుమార్, విశ్వనాథ్ కుమార్ తెలియజేశారు.

# చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీ గణేష్




**బోయిన్ పల్లి, ఏప్రిల్ 12. (ప్రజా జ్యోతి):** వేసవి కాలంలో బాటసారుల దాహార్తిని తీర్చేందుకు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆదివారం కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ ప్రారంభించారు. శ్రీగణేష్ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలను స్పూర్తిగా తీసుకుని సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి నాగినేని సరిత తిరుమలగిరి గన్ రాక్ ప్రాంతంలో ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే శ్రీగణేష్ చలివేంద్రాన్ని ప్రారంభించి బాటసారులకు నీరు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వేసవి కాలంలో బాటసారులకు, ప్రయాణీకులకు చలివేంద్రాలు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని తెలిపారు. సమాజానికి ఉపయోగపడే ఈ మంచి కార్యక్రమాన్ని చేపట్టిన నాగినేని సరితను ఎమ్మెల్యే మనస్పూర్తిగా అభినందించారు.

# స్పోర్టింగ్ క్లబ్ గ్రౌండ్ అభివృద్ధికి చర్యలు

### - కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్




**బోయిన్ పల్లి, ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ నియోజకవర్గంలోని బొల్లారం సదర్ బజార్ జూనియర్ కాలేజీ ప్రాంగణంలో ఉన్న బొల్లారం స్పోర్టింగ్ క్లబ్ గ్రౌండ్‌ను ఆదివారం కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులను తయారు చేసిన ఈ గ్రౌండ్ అభివృద్ధికి సమగ్ర ప్రణాళికను సిద్ధం చేసి, ప్రభుత్వం నుంచి అధిక నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తామని తెలిపారు. భవిష్యత్తులో ఈ గ్రౌండ్ నుంచి మరిన్ని అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులు తయారయ్యేలా అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పిస్తామని పేర్కొన్నారు. అలాగే బొల్లారం స్పోర్టింగ్ క్లబ్ గ్రౌండ్‌ను నియోజకవర్గంలో ఒక మోడల్ క్రీడా ప్రాంగణంగా అభివృద్ధి చేయడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచుకునేలా మెరుగైన వసతులు కల్పిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నరసింహన్ కన్నన్, కదిర్వన్, వేణుగోపాల్ రెడ్డి, స్పోర్టింగ్ క్లబ్ ప్రెసిడెంట్ మూర్తి, వైస్ ప్రెసిడెంట్ నవీన్ రాజ్, కార్తీక్, బాలరాజు, ప్రేమ్ కిరణ్, రామ్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# మూర్తుజాగూడ గోదాంలో అక్రమ పీడీఎస్ బియ్యం గుట్టురట్టు

### -సివిల్ సప్లైస్ దాడులు 155 క్వింటాళ్ల బియ్యం, మూడు వాహనాలు సీజ్








**మొయినాబాద్, ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి):** రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని మూర్తుజాగూడ వర్డ్ లోని పీడీఎస్ బియ్యం అక్రమ నిల్వ, రవాణా వ్యవహారం అధికారుల దాడులతో వెలుగులోకి వచ్చింది. డిప్యూటీ తహసీల్దార్ వై. రామకృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సివిల్ సప్లైస్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఓ టాస్క్ ఫోర్స్ టీమ్–5 అధికారులు శనివారం ఉదయం ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. విశ్వసనీయ సమాచారం ఆధారంగా ఉదయం 11 గంటల సమయంలో గోదాముపై ఆకస్మికంగా దాడి చేసి తనిఖీ చేయగా, అక్కడ మూడు సరుకు వాహనాలు సిద్ధంగా ఉన్నట్లు గుర్తించారు. వాహనాలపై ఉన్న తార్పాలిన్ తొలగించి పరిశీలించగా, వివిధ రంగుల గన్నీ సంచుల్లో సుమారు 366 సంచులు పీడీఎస్ బియ్యం నిల్వ ఉన్నట్లు బయటపడింది. ప్రతి సంచి సుమారు 40 నుంచి 50 కిలోల బరువు కలిగి ఉండగా, మొత్తం పరిమాణం భారీగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. సంచులను యాదృచ్ఛికంగా తెరిచి పరిశీలించగా, ప్రభుత్వం ప్రజలకు పంపిణీ చేసే ఎఫ్ఆర్‌కే కర్నల్స్ కూడా ఉన్నట్లు నిర్ధారించారు. ఈ తనిఖీలను పంచనామా సాక్షుల సమక్షంలో నిర్వహించారు. స్థలంలో ఉన్న మొహమ్మద్ షఫీ, అస్లాం, రాజా నర్సాని, రామ్ కిషన్ తదితరులను అదుపులోకి తీసుకుని విచారించగా, షఫీ ప్రజల వద్ద నుంచి తక్కువ ధరకు బియ్యం కొనుగోలు చేసి, ఇతర రాష్ట్రాలకు అధిక ధరకు విక్రయిస్తూ అక్రమ లాభాలు పొందుతున్నట్లు ఒప్పుకున్నాడు. ఈ ఘటనలో మొత్తం 155.40 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం, మూడు వాహనాలను అధికారులు స్వాధీనం చేసుకుని చేవెళ్ల ఎంఎల్ఎస్ పాయింట్‌కు తరలించారు. కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# భారతీయ జనతా పార్టీ ఉప్పల్ డివిజన్ ఆధ్వర్యంలో చలో బస్తీబాట

### - సమస్యలను అడిగి తెలుసుకుంటున్న డివిజన్ అధ్యక్షులు మార్నెని ఫణీంద్ర



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఏప్రిల్ 12** భారతీయ జనతా పార్టీ ఉప్పల్ డివిజన్ ఆధ్వర్యంలో ఈరోజు బస్తి బాట కార్యక్రమంలో భాగంగా డివిజన్ కార్యాలయంలో ఉప్పల్ బిజెపి అధ్యక్షుల మారినేని ఫణీంద్ర బిజెపి సీనియర్ నాయకులు బలవంత చారి కి శంఖం అందజేసి బస్తీబాట కార్యక్రమానికి శంఖారావం కోరారు మొట్టమొదటిసారిగా డివిజన్లో చేపట్టిన బస్తీబాతా కార్యక్రమానికి బలవంత చారి శంఖారావం ను మ్రోగించి బస్తీ బాటను ప్రారంభించారు తదుపరి గాంధీనగర్లో బస్తీ బాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది కార్యక్రమంలో భాగంగా గాంధీనగర్ నివాసుల్ని కలిసి అక్కడ సదుపాయాలు కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ అందిస్తున్న పథకాల గురించి వివరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ ల వైఫల్యం గురించి వివరిస్తూ సమస్యలను అడిగి తెలుసుకుంటున్న డివిజన్ అధ్యక్షులు మారలేని ఫణీంద్ర బస్తీబాట కార్యక్రమం కొనసాగించారు ఈ కార్యక్రమంలో షామీర్పేట్ ధర్మ రెడ్డి డివిజన్ ప్రధాన కార్యదర్శి తీగ విఠల్ రావు ముదిరాజ్ , నామా శ్రవణ్ ఆకుల రిషికేష్ మద్దెల పద్మ ఆడెపు రమేష్ అనంతు అచ్యుతరావు యువ నాయకులు వెంకట్ సాయి ముదిరాజ్ నవీన్ రాజా అరుణ్ రవితేజ అభిరామ్ రాజేందర్ మ హేష్ సతీష్ ధన కృష్ణస్వామి అనిల్ సురేశ్ తదితరులు పాల్గున్నారు .

# సిసి రోడ్డు పనులను పర్యవేక్షించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్



**ఉప్పల్ ఏప్రిల్ 12 ప్రజా జ్యోతి** బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ బీరప్ప గడ్డ తేనె లక్ష్మీనరసింహ స్వామి ఆలయం నుండి బ్యాంకు కాలనీ పార్క్ వరకు 25 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను పర్యవేక్షించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు అనంతరం వారు జిహెచ్ఎంసి అధికారులతో మరియు కాంట్రాక్టర్ తో మాట్లాడుతూ ఈనెల 30 తారీఖున లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం ఉన్న నేపథ్యంలో పనులను త్వరత గతిన పూర్తి చేయాలని కళ్యాణ మహోత్సవం వరకు అన్ని పనులు పూర్తి చేయాలని వారిని కోరడం జరిగింది. కాలనీల నుండి ఉప్పల్ చౌరస్తా కు వెళ్లే ప్రధాన రహదారి కావడం వల్ల కూడా దీనిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి త్వరత గతిన రోడ్డు పనులు పూర్తి చేయాలని వారికి తెలపడం జరిగింది. కార్యక్రమంలో నాయకులు కొండల్ రెడ్డి కోకొండ జగన్,బింగి శ్రీనివాస్ గోవు ఆనంద్ , ఇంద్రసేనారెడ్డి, ముద్దం శ్రీనివాస్ యాదవ్, బాలకృష్ణగౌడ్, బాలు , శ్యామ్,బంటి గౌడ్ ,చిన్న, మైసలు, రాజ్ కుమార్ పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో చేవెళ్ల మోడల్ విద్యార్థుల సత్తా

### - స్టేట్ టాపర్స్ జాబితాలో చోటు



**చేవెళ్ల, ఏప్రిల్ 12(ప్రజా జ్యోతి):** ప్రభుత్వ చేవెళ్ల మోడల్ స్కూల్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్మీడియట్ ఫలితాల్లో ప్రతిభ చాటారు. స్టేట్ టాపర్స్ జాబితాలో స్థానం సంపాదిస్తూ అగ్రగాములుగా నిలిచారు. సీనియర్ ఇంటర్‌లో శృతిలయ (ఎంపీసీ) 994 మార్కులు సాధించగా, సీహెచ్ స్పందన (బైపీసీ) 963, వర్షిత (సీఈసీ) 976, భార్గవి (ఎంఈసీ) 978 మార్కులతో మెరిశారు. జూనియర్ ఇంటర్‌లో షిరీన్ సుల్తానా (ఎంపీసీ) 465, సంజన (బైపీసీ) 435, హారిక (సీఈసీ) 483 మార్కులతో టాపర్స్‌గా నిలిచినట్లు ఇంచార్జ్ ప్రిన్సిపల్ వినోద్ కుమార్ తెలిపారు. విద్యార్థుల విజయంపై ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# ప్రజాసమస్యలపై ఏవీ పురంలో సీపీఐ ఇంటింటి కార్యక్రమం

## - ప్రజా సమస్యలపై గళమెత్తిన నాయకులు




**కూకట్ పల్లి, ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి) :**కూకట్ పల్లి మండలం పరిధిలోని ఏవీ పురంలో ఆదివారం సీపీఐ ఆధ్వర్యంలో ఇంటింటి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ కూకట్ పల్లి మండల కార్యదర్శి శ్రీ కృష్ణ పాల్గొని, స్థానిక ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏవీ పురంలో నివసిస్తున్న ప్రజలకు గతంలో ఇచ్చిన ఇండ్ల పట్టాలు కొందరికి మాత్రమే అందాయని, నేటికీ అనేక మందికి పట్టాలు అందలేదని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇండ్ల పట్టాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అదే విధంగా, నీటి బిల్లులు అధికంగా వస్తుండటంతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే నీటి బిల్లులను తగ్గించాలని, వేసవిలో నిరుపేదల ప్రజలకు తాగునీటి సరఫరా నీటి బిల్లు కట్టలేని పరిస్థితిలో తగ్గించే నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ సమస్యల వల్ల రోజువారీ జీవనంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ప్రజలు తెలిపారు. ఈ సమస్యలను సంబంధిత అధికారులు వెంటనే పరిష్కరించాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కె. మనోచారి, శ్రీ రాములు, ఉమాదేవితో పాటు పెద్ద సంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు.

# ఫిరోజ్‌గూడలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవ వేడుకలు

## -శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లికి రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ప్రత్యేక పూజలు



**కూకట్ పల్లి, ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి) :**కూకట్ పల్లి బాలానగర్ డివిజన్ పరిధిలోని ఫిరోజ్‌గూడలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించబడింది. ఈ పవిత్ర వేడుకకు భక్తులు భారీగా హాజరై ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత అందంగా తీర్చిదిద్దారు. ఈ మహోత్సవానికి బాలానగర్ డివిజన్ మహిళా మోర్చా నాయకురాలు కేంసారం రూపా నాగరాజు ఆహ్వానం మేరకు రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా అలంకరించారు. ఈ సందర్భంగా ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి ఆశీస్సులు పొందారు. అనంతరం భక్తులతో కలిసి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ఆధ్యాత్మిక ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ "భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలైన దేవాలయ ఉత్సవాలు సమాజంలో ఐక్యతను, భక్తిని, సత్సంకల్పాలను పెంపొందిస్తాయి. అమ్మవారి కృపాకటాక్షాలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలి" అని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ బీజేపీ సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి, రమేష్, శ్రీశైలం, మల్లేష్, ప్రదీప్ రెడ్డి, మధు తదితరులు, మహిళా మోర్చా కార్యకర్తలు, భక్తులు, కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించిన కౌన్సిలర్లు

## - ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం
## - కౌన్సిలర్లు వేణుగోపాల్, విగ్నేశ్వర్ రెడ్డి



**మేడ్చల్, ఏప్రిల్ 12 (ప్రజాజ్యోతి):** పేదలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎల్లంపేట్ మున్సిపాలిటీ 15వ వార్డు కౌన్సిలర్ నాతి వేణుగోపాల్ గౌడ్ అన్నారు. ఆదివారం వార్డు పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా లబ్ధి పొందిన గాండ్ల నవనీత సత్యనారాయణ, కోర్పతి ముత్యాలమ్మ, దాగిల్ల ఎట్టమ్మ లు పూర్తి చేసుకున్న ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమంలో వేణు గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు, కౌన్సిలర్ విగ్నేశ్వర్ రెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇంటి పథకానికి తమను ఎంపిక చేసి తమ సొంతింటి కల నెరవేర్చిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను క్షేత్రస్థాయిలో అమలు చేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనే పేదల సొంతింటి కళ నెరవేరుతుందని చెప్పారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దుడ్డు సంజీవరావు, షేక్ సాలం, వెంకటేష్, దాగిల శంకర్, దేశ బోయిన శ్రీధర్, బట్టు మధు, బిక్షపతి, శంకర్, వీరేష్, ప్రభాకర్, యాదగిరి, కుమార్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మన్మారి గ్రామంలో విదేశీ విద్యార్థులు పర్యటన

**షాబాద్ ఏప్రిల్ 12(ప్రజాజ్యోతి )**మన్మరి గ్రామంలో అమెరికా దేశానికి చెందిన మినర్వా యూనివర్సిటీలో చదువుకుంటున్నటున్నా 17 దేశాలకు చెందిన 25 మంది విద్యార్థుల బృందం గ్రామంలోని వాటర్ ప్లాంట్ అంగన్వాడి స్కూల్ మరియు జెడ్పిహెచ్ఎస్ స్కూల్ ను సందర్శించి వాటర్ ప్లాంట్ వల్ల ఉపయోగాలు ఏ విధంగా గ్రామస్తులకు స్వచ్ఛమైన నీరు అందిస్తున్న విషయాలను సంస్థ ప్రతినిధులు ఆపరేషన్ జెనరల్ మేనేజర్ రమేష్,ఆపరేషన్ అసిస్టెంట్ మేనేజర్ ప్రకాష్ రెడ్డి మరియు మారుతి లను అడిగి తెలుసుకోవడం జరిగింది. అంగన్వాడీ కేంద్రంలో అందిస్తున్న పౌష్టికాహారం విద్యార్థుల సంఖ్య వివిధ విషయాలపై విద్యార్థుల బృందం అంగన్వాడీ టీచర్ గిరిజ ను హై స్కూల్ గురించి సర్పంచ్ మరియు వార్డు సభ్యులను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లాలాపేట బందయ ఉపసర్పంచ్ బేగరి శంకరయ్య వార్డు సభ్యులు దండు నర్సింలు,రంగాపురం వెంకటేష్, జంగిలయ్య మరియు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.



## ఉచిత వైద్య శిబిరం, నూతన మెడికల్ షాప్ ప్రారంభం
## కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్





**బోయిన్‌పల్లి, ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ నియోజకవర్గంలోని బాలంరాయి దండుమారెమ్మ దేవాలయం ప్రాంతంలో దేవాన్ష్ క్లినిక్ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను వినియోగించుకుని ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని సూచించారు. సమాజ సేవ దృష్ట్యా ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించడం అభినందనీయమని పేర్కొంటూ దేవాన్ష్ క్లినిక్ యాజమాన్యాన్ని అభినందించారు. అనంతరం రసూల్‌పుర ప్రాంతంలో డాక్టర్ ప్రభాకర్ ఏర్పాటు చేసిన నూతన మెడికల్ షాపును ఎమ్మెల్యే ప్రారంభించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలకు అందుబాటులో మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు శాంసన్ రాజు, రవి తదితరులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్ లో పనిచేసే కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



**మేడ్చల్, ఏప్రిల్ 12 (ప్రజాజ్యోతి):** డంపింగ్ యార్డ్ లో పనిచేసే కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో గుర్తింపు యూనియన్ విఫలం అయ్యిందని డంపింగ్ యార్డ్ కేవిఆర్ బేస్ లైన్ రిసోర్స్ ఎంప్లాయిస్ ప్రెసిడెంట్ పి. నారాయణ అన్నారు. ఆదివారం మేడ్చల్ జిల్లా బి ఆర్ టి యు అధ్యక్షులు సంబు ప్రభాకర్ ఆధ్వర్యంలో జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ మన కార్మికుల సమస్యల పరిష్కారానికి, హక్కుల రక్షణకై బి ఆర్ టి యు ఆధ్వర్యంలో ఐక్యంగా పోరాడదామని పిలుపునిచ్చారు. జవహర్ నగర్ డంపింగ్ యార్డులో కె వి ఆర్ బేస్ లైన్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో పనిచేసే కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో గుర్తింపు యూనియన్ పూర్తిగా విఫలం అయిందన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డంపింగ్ యార్డ్ యూనియన్ అడ్వైజర్‌సంబు ప్రబాకర్, జనరల్ సెక్రటరీ నరసింహారెడ్డి, సభ్యులు సురేష్, మల్లికార్జున్, ప్రభాకర్, రాజ్ కుమార్, వెంకటయ్య, హరినాథ్, రాజు, దశరథ రాజ్, రామ్ రెడ్డి, మహమ్మద్ ఇమ్రాన్, మల్లేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాలలో వివేకానంద విజయకేతనం




**చేవెళ్ల ఏప్రిల్ 12(ప్రజా జ్యోతి):** ఇంటర్మీడియట్ ఫలితాల్లో వివేకానంద జూనియర్ కాలేజీ విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. ఆదివారం విడుదలైన ఫలితాల్లో పలు విభాగాల్లో అత్యుత్తమ మార్కులు సాధిస్తూ అగ్రస్థానాల్లో నిలిచారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీలో సాయి మనోజ్ఞ 987, నవనీత 972 మార్కులు సాధించగా, బైపీసీలో అంజలి, స్ఫూర్తి 983, సింధుజ 956 మార్కులతో మెరిశారు. సీఈసీలో నస్రా సుల్తానా 968, నరేష్ 883 మార్కులు సాధించగా, ఎంఈసీలో సింధుప్రియ 810 మార్కులు సాధించారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీలో కృష్ణవేణి 461, రిత్విక్ రెడ్డి 453 మార్కులు సాధించగా, బైపీసీలో నిహారిక 430, వర్షిని 421 మార్కులు పొందారు. సీఈసీలో ధనుసిర్వీ 478, అంజు సిర్వి 459 మార్కులు సాధించగా, ఎంఈసీలో శాలిని 418 మార్కులతో ప్రతిభ చాటారు. విద్యార్థుల విజయంపై కళాశాల ప్రిన్సిపాల్ జైపాల్ రెడ్డి, డైరెక్టర్ ఇంద్రసేనారెడ్డి, అధ్యాపకులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.

# పెద్ద అంబర్‌పేట్‌లో ఘనంగా రియలైజ్ దే అడిక్షన్ సెంటర్ ప్రారంభోత్సవం



**అబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్ 12(ప్రజాజ్యోతి)** పెద్ద అంబర్ పేట్ నుండి కోహెడ వెళ్లే రోడ్డులో ఆదివారం రియలైజ్ దే అడిక్షన్ సెంటర్,హాస్పటల్ ను ఇబ్రహీంపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి పెద్ద అంబర్పేట్ మాజీ సర్పంచ్ పంది పెంటయ్య, కన్సల్టెంట్ న్యూరో సైక్రియాటిస్ట్ డా.మహేంద్ర శేఖర్(ఎంబీబీఎస్.ఎండి) తో కలసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ నేటి సమాజంలో ఎందరో పలు వ్యసనాల బారిన పడి తమ జీవితాలను పాడు చేసుకోవడమే కాకుండా వారి కుటుంబాలను చిన్నాభిన్నం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో వ్యసనాల బారిన పడి ఇబ్బందులు పడుతున్న వారు వ్యసనాల నుండి కోలుకోవాలని భావిస్తున్న వారు తమ సమస్యను ఎలా పరిష్కరించాలో ఎవరిని సంప్రదించాలో తెలియని అయోమయ పరిస్థితుల్లో పెద్ద అంబర్ పేట్ లోని కోహెడ రోడ్డులో డాక్టర్ మహేంద్ర శేఖర్( సైక్రియాటిస్ట్) వ్యసనాల నుండి శాశ్వత విముక్తి పొందేందుకు రియలైజ్ దే అడిక్షన్ సెంటర్,హాస్పటల్ ను ప్రారంభించడం అభినందనీయమన్నారు. పెద్ద అంబర్ పేట్ పరిసర ప్రాంతాల ప్రజలు వ్యసనాల నుండి ఉపశమనం పొందేందుకు ఈ హాస్పిటల్ కి వచ్చి తగు సలహాలు సూచనలు తీసుకుని ఉపశమనం పొందాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అనంతరం మాజీ సర్పంచ్ పంది పెంటయ్య మాట్లాడుతూ వైద్య సేవల కోసం హాస్పిటల్ కి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించి వారి మన్ననలు అందుకోవాలని అన్నారు. ఒక మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన డాక్టర్ మహేంద్ర శేఖర్ ను ఆయన అభినందించారు. అనంతరం డాక్టర్ మహేంద్ర శేఖర్ మాట్లాడుతూ నేడు యువత, విద్యార్థులు ఎందరో గంజాయి ఇతర మత్తు పదార్థాల బారిన పడి తమ జీవితాలను చేజేతులా నాశనం చేసుకుంటున్నారని, మత్తు పదార్థాల భారి నుండి వారికి విముక్తి కలిగించి సమాజ సేవ చేయాలనే లక్ష్యంతో ఉడత భక్తిగా తన వంతు కృషి చేస్తున్నన్నారు. నిద్రలేమి, ఆత్మహత్య ఆలోచనలు, అతి శుభ్రత(ఓసీడీ లక్షణం), ఎక్కువగా కోపం రావడం, మతిమరుపు, ఏకాగ్రత లోపించడం, లైంగిక సమస్యలు, కుటుంబ వివాహ కౌన్సిలింగ్, మద్యం వ్యసనం, డ్రగ్స్ వ్యసనం, పొగ త్రాగడం, మానసిక వికలాంగత, విద్యాభ్యాసంలో సమస్యలు, నిరాశకు లోనవ్వడం( డిప్రెషన్), ఆందోళన సమస్యలు, పానిక్ అటాక్స్, మానసిక ఒత్తిడి వంటి పలు సమస్యలతో బాధపడేవారు తమ హాస్పిటల్ ను సంప్రదిస్తే సమస్య పరిష్కారానికి మార్గం చూపుతామన్నారు. నాణ్యమైన వైద్య సేవలను అందరికీ అందుబాటు ధరల్లో అందిస్తూ సమాజ సేవలో తమ వంతు సేవ చేస్తామన్నారు. హాస్పిటల్ ప్రారంభోత్సవం సందర్భంగా దక్ష హాస్పటల్ ఆధ్వర్యంలో నిరుపేదల కోసం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ తాజా మాజీ చైర్మన్, కౌన్సిలర్లు,ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# స్వామి వారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి

**-సాయి రక్ష కన్స్ట్రక్షన్స్ ఎండి అన్యపు ప్రభు ముదిరాజ్**

**- యాదగిరిగుట్టలో లక్ష్మీనరసింహస్వామి దర్శించుకున్న అన్యపు ప్రభు ముదిరాజ్ దంపతులు**



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి)** స్వామి వారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని సాయి రక్ష కన్స్ట్రక్షన్స్ ఎండి అన్యపు ప్రభు ముదిరాజ్ అన్నారుయాదగిరిగుట్ట లోని శ్రీ లక్ష్మీనరసింహస్వామిని ఆదివారం సాయి రక్ష కన్స్ట్రక్షన్స్ మేనేజింగ్ డైరెక్టర్ అన్యపు ప్రభు ముదిరాజ్ దంపతులు, కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారిని దర్శించుకుని మొక్కలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లక్ష్మీ నరసింహ స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఉండే విధంగా స్వామివారి దీవెనలు ప్రతి ఒక్కరిపై ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. రియల్ ఎస్టేట్ రంగం కూడ స్వామి వారి ఆశీస్సులతో అభివృద్ధి చెందేలని అన్నారు.

# వివాహ శుభకార్యానికి హాజరైన మాజీ కార్పొరేటర్ ముద్దం, మాజీ కౌన్సిలర్ మక్కల నర్సింగ్ రావు



**బోయిన్‌పల్లి, ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి):** అస్మత్‌పేట్ 264వ డివిజన్ పరిధిలోని డ్రీమ్ ల్యాండ్ గార్డెన్స్, బలంరాయిలో నిర్వహించిన వివాహ మహోత్సవానికి ఓల్డ్ బోయిన్‌పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్, మాజీ కౌన్సిలర్ మక్కల నర్సింగ్ రావు హాజరయ్యారు. లైన్స్ టౌన్ కాలనీకి చెందిన ముత్యాల నాగలింగేశ్వరరావు కుమారుడు అభిరామ్ మరియు సాయి వాణి వివాహ వేడుకలో వారు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారు దంపతులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో నిండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధువులు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శంషాబాద్ లో మహిళ దారుణ హత్య

**- రామంజపూర్ లోని సిఎస్ఎన్ ఇటుక బట్టీలో ఘటన**

**- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న శంషాబాద్ పోలీసులు**



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి)** ఓ మహిళ దారుణ హత్యకు గురైన ఘటన శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రామంజాపూర్ లోని సిఎస్ఎన్ ఇటుక బట్టీలో చోటుచేసుకుంది. శంషాబాద్ సిఐ నరేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గ్రామంలో ఉన్న సిఎస్ఎన్ ఇటుక బట్టీలో తూర్పు గోదావరి జిల్లా పితాపురానికి చెందిన నూకరాజు సూపర్వైజర్గా పనిచేస్తూ అక్కడే నివాసం ఉంటున్నాడు. అదే ఇటుక బట్టీలో ఒడిశా రాష్ట్రం నబరంగపూర్ జిల్లా ఎకాంబ గ్రామానికి చెందిన కార్మికులు కూడా పని చేస్తూ గుడిసెల్లో నివసిస్తున్నారు. ఈ క్రమంలో సంతసీ భాత్ర (30), భాదర్ భాత్ర కలిసి మూడు నెలలుగా పని చేస్తూ అక్కడే ఉంటున్నారు. శనివారం సాయంత్రం 6 గంటల సమయంలో ఇద్దరూ మద్యం సేవించి గొడవకు దిగారు. ఈ సందర్భంగా భాదర్ భాత్ర, సంతసీ భాత్రపై చేతులు, కట్టెతో తీవ్రంగా దాడి చేశాడు. తోటి కార్మికులు గొడవ ఆపేందుకు ప్రయత్నించారు. అనంతరం భాదర్ భాత్ర బయట పడుకోగా సంతసీ భాత్ర గుడిసెలో నిద్రించింది. ఆదివారం ఉదయం కార్మికులు ఆమెను పనికి పిలవడానికి వెళ్లగా స్పందించక పోవడంతో ఆమెను పరిశీలించగా అప్పటికే మృతి చెందినట్లు గుర్తించారు. ఆమె ముఖంపై గాయాలు ఉండగా ముక్కు, నోటి నుంచి రక్తస్రావం జరిగిన ఆనవాళ్లు కనిపించాయి. ఘటన స్థలంతి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించి,ఇటుక బట్టి సూపర్వైజర్ నూకరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడు భాదర్ భాత్రపై హత్య కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకున్నారు.

# కెపిహెచ్బిలో కొత్త రుచుల విందు..ఘనంగా ప్రారంభమైన "ఎస్ఎస్ 4 ఏఎం బిర్యానీ, రెస్టారెంట్

**-ప్రారంభించిన టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ బండి రమేష్**




**కూకట్ పల్లి, ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం, కెపిహెచ్బి కాలనీ రోడ్ నెంబర్--1లో నూతనంగా ఏర్పాటు చేసిన "ఎస్ఎస్ 4 ఏఎం బిర్యానీ అండ్ రెస్టారెంట్" ఆదివారం వేడుకల నడుమ ఘనంగా ప్రారంభమైంది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ నాయకుడు కే. శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించగా, ముఖ్య అతిథిగా టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ బండి రమేష్ పాల్గొని రిబ్బన్ కట్ చేసి రెస్టారెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బండి రమేష్ "వినియోగదారుల అభిరుచికి అనుగుణంగా సేవలు అందిస్తేనే వ్యాపారం విజయవంతమవుతుందని, కస్టమర్ సంతృప్తి ఏ వ్యాపారానికి ప్రాణం" అని పేర్కొన్నారు. అదేవిధంగా, నూతనంగా వ్యాపారం ప్రారంభించిన నిర్వాహకులను అభినందిస్తూ, వారు మంచి పేరును సంపాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు గొట్టుముక్కల వెంకటేశ్వరరావు, అరవింద్ రెడ్డి, రంగమోహన్, సుజాత, నారాయణ తదితరులు పాల్గొని తమ శుభాకాంక్షలు తెలిపారు.

# తెలంగాణ ఉద్యమకారుడు కర్నె అరవింద్ ఇక లేరు...

**బిఆర్ఎస్ పార్టీ పట్ల నిబద్ధత కలిగిన గొప్ప నాయకుడు**

**జిల్లా పార్టీ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి అరవింద్ పార్థివ దేహానికి పార్టీ జెండా కప్పి నివాళులు అర్పించారు**



**ఇబ్రహీంపట్నం 12 ఏప్రిల్ ప్రజాజ్యోతి:** తెలంగాణ ఉద్యమ నాయకుడు, బిఆర్ఎస్ పార్టీ నేత, దివంగత కర్నె అరవింద్ పార్థివ దేహానికి బిఆర్ఎస్ పార్టీ జెండా కప్పి, పూలమాలలు వేసి నివాళులు అర్పించిన జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ , మాజీ ఎంపీలు గడ్డం రంజిత్ రెడ్డి, బివి పాటిల్, మాజీ మేయర్ రామ్మోహన్, కార్పోరేషన్ మాజీ చైర్మన్లు సతీశ్ రెడ్డి, రజినీ సాయిచంద్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్, మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి, సత్తు వెంకట రమణారెడ్డి నాయకులు తదితరులు అరవింద్ అంత్యక్రియలలో పాల్గొని అతడి తండ్రి కర్నె భాస్కర్, సతీమణి వేదశ్రీ, కూతురు ఆరోహిలను ఓదార్చారు. బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు, తెలంగాణ ఉద్యమకారుడు కర్నె అరవింద్ ఆకస్మిక మృతిపట్ల జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ఇప్పుడిప్పుడే ఎదుగుతున్న అరవింద్ అకాల మరణం బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటని అన్నారు. తెలంగాణ ఉద్యమకాలం నుండి ప్రత్యేక రాష్ట్ర సాధనలో ఆయన నిబద్ధతతో పని చేశారని ఆయన గుర్తు చేశారు. కరుడుగట్టిన బిఆర్ఎస్ పార్టీ సైనికుడిగా పనిచేసే అరవింద్ దూరమవ్వడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నవయసులోనే అసువులు బాసిన అరవింద్ కుటుంబానికి పార్టీ పరంగా అండగా ఉంటామని చెప్పారు. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వంగేటి లక్ష్మారెడ్డి, మున్సిపల్ చైర్మన్ టేకుల సుదర్శన్ రెడ్డి, వైస్ చైర్మన్ ముత్యాల శ్యామల భాస్కర్, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ చంద్రయ్య, వైస్ చైర్మన్ రవీందర్ రెడ్డి, రవి తదితరులు ఇబ్రహీంపట్నంలో జరిగిన అరవింద్ అంతక్రియలో పాల్గొన్నారు.



# జిహెచ్ఎంసి డివిజన్ 119 కొత్వాల్ గూడ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడిగా కొనమొల్ల శ్రీనివాస్ నియామకం

**-కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలపై పోరాడాలి**

**-మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**

**- 119 డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడిగా కొనమొల శ్రీనివాస్ కు నియామక పత్రం అందిస్తున్న మాజీ మంత్రి సబితా రెడ్డి, కార్తీక్ రెడ్డి**



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలపై పోరాడాలని మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం గ్రేటర్ హైదరాబాద్ శంషాబాద్ సర్కిల్ పరిధిలోని కొత్వాల్ గూడ 119 డివిజన్‌కు బిఅరెస్ పార్టీ అధ్యక్షుడిగా కొనమొల్ల శ్రీనివాస్ ని నియమిస్తూ మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ ఒక్క ఆమెని కూడా అమలు చేయకుండా ప్రజలను మాయమాటలతో మభ్యపెడుతూ కాలయాపన చేస్తుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను ఎప్పటికప్పుడు గ్రామ గ్రామాన తీసుకెళ్లి ప్రజలను చైతన్యం చేయాలన్నారు. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా బిఆర్ఎస్ పార్టీ అధికారం అన్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా కొనమొల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తారని, ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ముందుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ శంషాబాద్ డివిజన్ అధ్యక్షులు కొలన్ ప్రదీప్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు మల్లేష్ ముదిరాజ్, బుచ్చిరెడ్డి, బురుకుంట సతీష్, మంచర్ల శ్రీనివాస్, పరమేశ్వరి నరేందర్, పారందములు, జయసింహ, వెంకటరెడ్డి, హనుమంతు ముదిరాజ్, మురళి గౌడ్, రాచమల్ల రమేష్, రమేష్ రాథోడ్, పవిత్ర సాగర్, గుంటి చరణ్, చంద్రశేఖర్, గుడెపు అశోక్, కుమ్మరి అర్జున్, దర్శన్ కొండ, కృష్ణ రెడ్డి, బక్క శ్రీకాంత్, రచమల్ల కార్తిక్, తుప్పరా సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు వివాదంలో ఉన్న భూమిలో హెచ్చరిక బోర్డులు మాయం

**- యథావిధిగా కొనసాగుతున్న పనులు**

**బోయిన్ పల్లి, ఏప్రిల్ 12.(ప్రజా జ్యోతి):** కోర్టు వివాదంలో ఉన్న భూముల్లో ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డులు తెల్లవారే సరికి మాయం కావడంతో పాటు అక్కడ పనులు యథావిధిగా కొనసాగుతుండటం స్థానిక ప్రజల్లో ఆగ్రహాన్ని రేకెత్తిస్తోంది. మెడ్చల్ జిల్లా బాలానగర్ మండలం హాస్యతేపేట డివిజన్ పరిధిలోని చత్రిగడ్డ సర్వే నంబర్--1, సీఎస్ నం. 14/1958లోని భూమి కోర్టు వివాదంలో ఉందని ఎవరూ కొనుగోలు లేదా అమ్మకాలు చేయవద్దని రెవెన్యూ అధికారులు ఇటీవల హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బాలానగర్ మండల అధికారులు గురువారం సాయంత్రం పోలీసు బందోబస్తు మధ్య నాలుగు హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేసి, ఈ భూమి వివాదాస్పదమైందని ప్రజలకు తెలియజేశారు. అయితే శనివారం ఉదయం చూసే సరికి ఆ బోర్డులు కనిపించకుండా పోవడం స్థానికులను ఆశ్చర్యానికి గురి చేసింది. అదే సమయంలో అక్కడ కొందరు జెసిబి యంత్రాలతో పనులు కొనసాగిస్తుండటాన్ని చూసి ప్రజలు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కోర్టులో కేసు కొనసాగుతున్నప్పటికీ నిర్మాణ పనులు యథేచ్ఛగా కొనసాగుతుండటం వెనుక ఎవరి అండ ఉందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అధికారులే ఏర్పాటు చేసిన బోర్డులు మాయం కావడం, పనులు నిర్బంధం లేకుండా సాగుతుండటం వల్ల అధికారుల నిర్లక్ష్యంపై స్థానికులు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. చత్రిగడ్డ సర్వే నంబర్--1లో సుమారు 12 ఎకరాల భూమి ఉందని సమాచారం. ఈ భూమిలో కొందరు అక్రమంగా ప్లాట్లు చేసి అమ్ముతున్నారన్న విషయం బహిరంగ రహస్యంగా మారింది. అసలు యాజమాని ఎవరు? ఎవరు ఎవరికి భూమి ఇచ్చారు? అనే విషయాలు స్పష్టత లేకపోయినా, కొందరు ప్లాట్లు చేసి అమ్ముకుంటున్నారని తెలుస్తోంది. పేద ప్రజలు మోసపోతున్నారని తెలిసి రెవెన్యూ అధికారులు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు.

**. చర్యలు తీసుకోవాలని నాయకుల డిమాండ్**

కోర్టు వివాదంలో ఉన్న భూమిలో అధికారులు ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డులు తొలగించడంపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు బాలానగర్ తహసీల్దార్‌ను కోరారు. ఈ మేరకు కాంగ్రెస్ నాయకులు అహ్మద్ అలీ అస్లాం ఫిర్యాదు చేశారు. పేద ప్రజలు మోసపోకుండా ఉండేందుకు ఏర్పాటు చేసిన బోర్డులను కబ్జాదారులు తొలగించారని, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇదే సర్వే నంబర్--1లో ప్లాట్ల విక్రయాలపై గతంలో కూడా పెద్ద ఎత్తున వివాదాలు, గొడవలు జరిగిన విషయం తెలిసిందే. ప్రస్తుతం బోర్డులు మాయం కావడం, నిర్మాణ పనులు కొనసాగడం నేపథ్యంలో అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# అల్వాల్‌లో ఘనంగా హిందూ సమ్మేళనం

**- సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్న వేడుకలు**




**అల్వాల్, ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి)** అల్వాల్‌లోని రామాలయం ముందు హిందూ సమ్మేళన సమితి ఆధ్వర్యంలో టెంపుల్ ఆల్వాల్, గోల్నాక ఆల్వాల్, రెడ్డి ఎంక్లేవ్ ప్రాంతాలకు చెందిన హిందూ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సమితి సభ్యులతో పాటు సుమారు 800 మందికి పైగా కుటుంబాలు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. కార్యక్రమంలో ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న స్వామి అమృత పుత్రనంద పూరి జీ మాట్లాడుతూ సనాతన ధర్మం ఈ రోజుకీ నిలకడగా కొనసాగుతున్నదంటే అనేక మహనీయుల త్యాగాల ఫలితమని అన్నారు. భారతదేశ వేదాలు ప్రపంచ జ్ఞానానికి మూలమని, హిందూ జీవన విధానం శాస్త్రీయతతో కూడినదని పేర్కొన్నారు. సమాజంలో ఐక్యత అవసరమని, హిందూ సమాజం సంఘటితంగా ఉండాలని పిలుపునిచ్చారు. ముఖ్య వక్త సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ డా. హెడ్గేవర్ దేశ స్వాతంత్ర్యంతో పాటు హిందువుల ఐక్యత కోసం ఆర్ఎస్ఎస్‌ను ప్రారంభించారని తెలిపారు. గత వందేళ్లుగా సంస్థ సమాజ సేవా కార్యక్రమాలు, పరివర్తన దిశగా కృషి చేస్తోందని వివరించారు. మహిళా వక్త రుక్మిణి మాట్లాడుతూ కుటుంబంలో మహిళల కీలక పాత్రను వివరించారు. జిజియాబాయి, రాణి రుద్రమదేవి, ఝాన్సీ లక్ష్మీబాయి వంటి మహనీయుల స్ఫూర్తితో ప్రతి మహిళ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అలాగే "పంచ పరివర్తన" అంశాలపై మాట్లాడుతూ కులాలకతీత సోదరభావం, పర్యావరణ పరిరక్షణ, స్వదేశీ వస్తువుల వినియోగం, కుటుంబ విలువల సంరక్షణ, సమాజపట్ల బాధ్యత వంటి అంశాలను ప్రాధాన్యంగా వివరించారు. కార్యక్రమం ఉత్సాహభరితంగా, భక్తి వాతావరణంలో సాగింది.



# విశ్వేశ్వరయ కళాశాలలో ఘనంగా వార్షిక వేడుకలు

**విద్యార్థులు నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి**

**సిఎండి డీఆర్ టెక్నాలజీస్ ఈఆర్ బ్రహ్మ రెడ్డి**

**విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు**



**ఇబ్రహీంపట్నం 12 ఏప్రిల్ ప్రజాజ్యోతి:** విద్యార్థులు విద్యతో పాటు నైపుణ్యాలను పెంపొందించుకోవడం ద్వారా భవిష్యత్తులో ఉన్నత స్థానాలను సాధించవచ్చని విద్యావేత్తలు అన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఆదిబట్ల సర్కిల్ పరిధిలోని బొంగులూరులో విశ్వేశ్వరయ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం వార్షిక ఉద్భవ్2.0 వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఈఆర్ బ్రహ్మారెడ్డి (సిఎండి బిఆర్ టెక్నాలజీస్), హాజరై, మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుతో పాటు సమాజానికి ఉపయోగపడే విధంగా తమ ప్రతిభను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. గౌరవ అతిథిగా పవన్ కుమార్ సిద్ది మేనేజింగ్ డైరెక్టర్ (సన్ గ్రేస్ ఎనర్జీ సొల్యూషన్) పాల్గొని విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ కే సుధాకర్ మాట్లాడుతూ... కళాశాల అభివృద్ధికి యాజమాన్యం కట్టుబడి ఉంటుందని తెలిపారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ... విద్యార్థులు విద్యతో పాటు నైపుణ్యాలను పెంపొందించుకోవడం ద్వారా భవిష్యత్తులో ఉన్నత స్థానాలను సాధించవచ్చని అన్నారు. కళాశాలలో అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ శ్రీరామ్ రెడ్డి, సెక్రటరీ కే లక్ష్మీనారాయణ, జాయింట్ సెక్రటరీ పి జనార్దన్ రెడ్డి, మల్లికార్జున స్వామి, ట్రెజరర్ బి శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్స్ నర్సింహారెడ్డి, శ్రీధర్ రెడ్డి, బాలేశ్వర్ , కన్నయ్య శెట్టి, బాస్కర్ పాల్గొని, విద్యార్థుల ప్రతిభను అభినందించారు. కళాశాల వార్షిక వేడుకలలో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. అలాగే, విద్యా మరియు క్రీడా రంగాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించటంతో కళాశాల యాజమాన్యం సంతోషం వ్యక్తం చేసింది. ఈ కార్యక్రమంలో కన్వీనర్ రమ్యశ్రీ, కోకన్వీనర్స్ శ్రీకాంత్, ప్రణూష రెడ్డి, రవివర్ధన్, శశీధర్ రెడ్డి హెచ్ఓడిలు, ప్రొఫెసర్స్, విద్యార్థిని విద్యార్థులు, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శివరాంపల్లిలో భారీ అగ్నిప్రమాదం

**- భారీగా ఎగిసిపడ్డ మంటలు, లక్షల్లో ఆస్తి నష్టం**

**- దట్టమైన పొగలు రావడంతో చుట్టుపక్కల ఉన్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు**

**- 4 ఫైర్ ఇంజన్లతో మంటలనార్పిన అగ్నిమాపక సిబ్బంది**




**రాజేంద్రనగర్, ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి)** డెకరేషన్ గోడౌన్లో భారీగా మంటలు ఎగిసిపడి పూర్తిగా దగ్ధమైన ఘటన అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శివరాంపల్లిలో చోటుచేసుకుంది. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శివరాం పల్లి లో ఉన్న డెకరేషన్ గోడౌన్లో ఆదివారం ఒక్కసారిగా మంటలు చెలరేగాయి దీంతో దట్టమైన పొగలు అలుముకోవడంతో చుట్టుపక్కల ఉన్న ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేసే ప్రయత్నం చేస్తున్నాయి. గోదాంలో ప్లాస్టిక్ డెకరేషన్ వస్తువులు ప్లెక్సీలు, థర్మకోల్ సామాగ్రి పెద్ద మొత్తంలో ఉండటంతో మంటలు వేగంగా వ్యాపించాయి. దీంతో గోదాం పక్కనే ఉన్న రిటైర్డ్ ఉద్యోగి జీవన్ దాస్ ఇంటికి తాకాయి. ఈ మంటలకు స్థానికులు ఇళ్లను ఖాళీ చేసి బయటకు పరుగులు తీశారు. జీవన్ దాస్ ఇంటి పై ఫ్లోర్ పూర్తిగా అగ్నికి ఆహుతైంది. సుమారు రెండు గంటల పాటు మంటలు ఆకాశాన్ని తాకేలా ఎగిసి పడ్డాయి. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగనప్పటికీ లక్షల్లో ఆస్తి నష్టం జరిగినట్లు తెలుస్తోంది. డెకరేషన్కు ఉపయోగించే సామాగ్రి పూర్తిగా కెమికల్ పూత ఉండటంతో దట్టమైన పొగలతో మంటలు భారీ ఎత్తున ఎగిసిపడ్డాయి. ఈ ప్రమాదంతో విద్యుత్ శాఖ అధికారులు శివరాంపల్లిలో విద్యుత్ సరఫరా నిలిపి వేశారు. అగ్నిమాపక సిబ్బంది 4 ఫైర్ ఇంజన్ల సహాయంతో మూడు గంటలు శ్రమించి మంటలను అదుపు చేశాయి. ఘటనా స్థలాన్ని రాజేంద్రనగర్ ఏసిపి శ్రీనివాస్ పరిశీలించారు. అత్తాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ అగ్ని ప్రమాదానికి షార్ట్ సర్క్యూట్ కారణమై ఉండొచ్చని పోలీసులు భావిస్తున్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి

### - విట్టల్ రెడ్డి సర్పంచ్ వెంకటేష్ మహారాజ్





**బషీరాబాద్ ఏప్రిల్ 12 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండలం కొర్విచెడ్ గ్రామానికి చెందిన తాండూర్ పట్టణంలో వెంకోబా గార్డెన్ లో ఆదివారం పాండురంగ రెడ్డి కుమారుని వివాహ వేడుకలో తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి తండ్రి విటల్ రెడ్డి, బషీరాబాద్ సర్పంచ్ వెంకటేష్ మహారాజ్ వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాండూర్ మున్సిపల్ చైర్మన్ నీరాజ బాల్రెడ్డి, పవన్ టాకూర్, మునీర్, సత్యం , శ్రీను, జగదీష్, రఘు, రమేష్ దాదా, పలువురు రాజకీయ నాయకులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి



**బషీరాబాద్ ఏప్రిల్ 12 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండలం వాల్యా నాయక్ తండాకు చెందిన తాండూర్ పట్టణంలో వినాయక కన్వెన్షన్ లో ఆదివారం మాజీ ఏఎంసి చైర్మన్ రాము నాయక్ కుమార్తె వివాహవేడుకలో తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి,వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో, తాండూర్ మున్సిపల్ చైర్మన్ నీరాజ బాల్రెడ్డి, ఏఎంసీ చైర్మన్ మాధవరెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ శంకర్ రెడ్డి, సొసైటీ మాజీ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, మురళీకృష్ణ గౌడ్, నరేష్ చౌహాన్, కాంగ్రెస్ కార్యకర్తలు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మూడు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

### అగ్గనూర్ శివారులో అక్రమ ఇసుక రవాణాపై పోలీసుల దాడి







**యాలాల :(ఏప్రిల్ 12) ప్రజా జ్యోతి** యాలాల మండలంలో అగ్గనూర్ గ్రామ శివారులో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న వారిపై పోలీసులు దాడి చేసి వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. తెల్లవారుజామున ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా రియాజ్,మల్కన్గిరి నాగరాజు,కోడంగంటి గోపాల్ అనే వ్యక్తులు ట్రాక్టర్లు, ట్రాలీలతో అక్రమంగా ఇసుక రవాణా చేస్తుండగా యాలాల ఎస్ఐ విఠల్ రెడ్డి సిబ్బందితో కలిసి వెళ్లి పట్టుకున్నారు. ఈ ఘటనలో టూ15ఖూ 8331,ట్రాక్టర్ నంబర్ టూ34ఎ7075,ట్రాక్టర్ నంబర్ టూ341131, ట్రాక్టర్లను యాలాల పోలీసులు స్వాధీనం చేసుకొని సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ విఠల్ రెడ్డి మాట్లాడుతూ..ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# భక్తిశ్రద్ధలతో శ్రీ భావిగి భద్రేశ్వర స్వామి రథోత్సవం

### -భారీగా తరలివచ్చిన భక్తులు

### -ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



**తాండూరు ఏప్రిల్ 12 ప్రజా జ్యోతి :–** వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలో గల శ్రీ భావిగి భద్రేశ్వర దేవాలయం వద్ద ఏర్పాటుచేసిన రథోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా కొనసాగింది. శనివారం రోజు జరిగిన కార్యక్రమంలో భాగంగా స్వామివారి రథోత్సవానికి కలశదారుణ పూజ కార్యక్ర మంలో తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి, ఎమ్మెల్సీ ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర్ రెడ్డి, వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత, మున్సిపల్ చైర్ పర్సన్ నీరజబాల్ రెడ్డి, జాతర కమిటీ చైర్మన్ మహేష్, ఈవో శేఖర్ గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అదేవిదంగా రథోత్సవం వద్ద వేద పండి తుల మంత్రోచ్ఛారణల మధ్య సాగిన పూజా కార్యక్రమం హోమాలు అనంతరం స్వామి వారిని రథోత్సవంలో ప్రతిష్టిం చి ఊరేగింపుగా తరలి వెళ్లారు. వికారాబాద్ జిల్లాలోనే అత్యంత ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా భావించే శ్రీ భావిగి భద్రేశ్వర స్వామి దేవాలయం ఉత్స వాలు చూసేందుకు అనేక మంది భక్తులు తరలివస్తారు. వందల ఏళ్ల చరిత్ర కలిగిన ఈ జాతర ఉత్సావాలకు వికారాబాద్ జిల్లాతో కర్ణాటక రాష్ట్రం నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. భక్తుల కోర్కెలు తీర్చే పుణ్యక్షేత్రం. ప్రతి ఏటా ఉగాది పర్వదినం తర్వాత జరిగే ఈ బ్రహ్మోత్స వాలలో భాగంగా శనివారం జరిగే రథోత్సవం, లంకా దహనం, మరియు 50 అడుగుల ఎత్తైన రథాన్ని లాగడం ఇక్కడి ప్రధాన విశేషాలు. దీనిని వీక్షించేం దుకు తెలంగాణ, కర్ణాటకల నుండి వేలాదిమంది భక్తులు తరలివస్తారు. తాండూరు భావిగి భద్రేశ్వర దేవాలయం విశేషాలుప్రాముఖ్యత భక్తుల కోర్కెలను తీర్చే అద్భుతమైన క్షేత్రంగా పేరుగాంచింది, తాండూరు నడిబొడ్డున ఉన్న ఈ దేవాలయం ఎప్పుడూ భక్తులతో కిటకిటలాడుతుంది జాతర ఉత్సవాలు ప్రతి సంవత్సరం ఏప్రిల్ మాసంలో ఉగాది పండుగ తర్వాత వారం రోజుల పాటు బ్రహ్మో త్సవాలు (జాతర) చాలా వైభవంగా జరుగను న్నాయ్. శనివారం రథోత్సవం నిర్వ హించగా, ఆదివారం లంకాద హనం అత్యంత ప్రధానమైన ఘటం లో బాణాసంచా ప్రదర్శన కనువిందుగా ఉంటుంది. భక్తుల సందడి మధ్యన సాగె రథోత్సవ కార్యక్రమంస్థానిక దేవాలయం నుండి బసవన్న కట్ట వం–కు రథాన్ని లాగడం ప్రత్యేకత రథోత్సవం ముందుకు వెళ్లే కొలది భక్తులు అరటికాయలు వివిధ పను లను రథోత్సవం పైకి విసిరి భక్తిని చాటుకుంటారు. ఈ వేడుకలలో ఫెస్టివల్ కమిటీ సభ్యులు గంగా శ్రావణ్ కుమార్,గాజుల విజయ్ కుమార్, లింగమంతుల శంకర్,శెట్టి చంద్రకాంత్,మద్రిక చంద్రకాంత్,కోర్వర్ అంజలి, అగ్గనూరు సాకేత్ పలువురు ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

# పుట్టపహాడ్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా రెండవ వార్షికోత్సవ దినోత్సవం

### ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి హబీబ్ అహ్మద్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, దేవుజా నాయక్, గ్రామ సర్పంచ్ బోయిని అంజలయ్య





**కుల్కచర్ల మండలం(ప్రజా జ్యోతి) ఏప్రిల్ 12** కుల్కచర్ల మండల పరిధిలోని పుట్టపహాడ్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా రెండవ వార్షికోత్సవ దినోత్సవం జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల విద్యాధికారి హబీబ్ అహ్మద్ మాట్లాడుతూ…గవర్నమెంట్ స్కూల్ లలో ఇలాంటి ప్రోగ్రాములు చేయడం చాలా అరుదుగా అని భావించారు విద్యార్థుల కు విద్యతోపాటు సామస్కృతక కార్యక్రమాలు విద్యార్థిని విద్యార్థుల నృత్య నాట్యాలు ఆలకించి చాలా సంతోషంగా ఉంది అని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేంద్ర బహుదూర్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు బృందం, పాఠశాల ఉపాధ్యాయులు ఎం శ్రీశైలం, బి వెంకటయ్య, సతీష్ కుమార్, వెంకటేష్, గ్రామపంచాయతీ కార్యదర్శి కవిత,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ జిల్లా లక్ష్మి, ఉప సర్పంచ్ లాల్ బహుదూర్ శాస్త్రి, వార్డు మెంబర్ జె విష్ణువర్ధన్ , మాజీ ఎంపిటిసి చిల్ల వెంకన్న, డాక్టర్ గోపాల్ , జే కృష్ణయ్య రిటైర్డ్ఆర్మీ,, బెత్తి నరేందర్ ఆర్ ఐ, చిల్ల కృష్ణయ్య రిటైర్డ్ఆర్మీ, డాక్టర్ ఆంజనేయులు, మండల ముదిరాజ్ సంఘం ప్రధాన కార్యదర్శి సంగారమోని శ్రీనివాసులు,వేకానంద సంఘం అధ్యక్షులు బోయిని కేశవులు, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు, కారబర్ రాములు, గ్రామ పెద్దలు యువకులు నాయకులు విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు .

# గ్రామ ప్రజల గుండెల్లో నిలిచిపోతున్న సర్పంచ్ గుజ్జరి క్రిష్టయ్య ఆడపిల్ల పెళ్లికి సర్పంచ్ చేయూత

### --వందన విజయ్ సేవలకు గ్రామ ప్రజల ప్రశంసలు

**మోమిన్ పేట్ ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి)** సమాజంలో సేవా భావంతో ముందుండే నాయకత్వానికి నిలువెత్తు ఉదాహరణగా ఇజ్రా చిట్టెంపల్లి గ్రామ సర్పంచ్ వందన విజయ్ నిలిచారు. గ్రామంలోని మెగావత్ సుశీలబాయి -- శ్రీను దంపతుల కూతురు లడికీ బాయి మనమరాలు మానస (శిరీష) పెళ్లి సందర్భంగా సర్పంచ్ వందన విజయ్ తన వంతు సహాయంగా రూ. 5,000 నగదు మరియు ఒక పట్టుచీరను అందజేశారు. ఈ సహాయం ఆ కుటుంబానికి ఎంతో ఉపయుక్తంగా మారిందని గ్రామస్థులు తెలిపారు. ఆడపిల్ల పెళ్లి వంటి ముఖ్యమైన సందర్భంలో సర్పంచ్ చూపిన మానవతా దృక్పథం అందరినీ ఆకట్టుకుంది. గ్రామంలోని ప్రజలందరూ ఈ సేవను ప్రశంసిస్తూ వందన విజయ్‌ను అభినందిస్తున్నారు. గ్రామాభివృద్ధితో పాటు సామాజిక సేవల్లో కూడా ముందుండే సర్పంచ్‌గా వందన విజయ్ మంచి పేరు తెచ్చుకుంటున్నారు. ఇటువంటి కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందించడమే కాకుండా, అవసరమైన వారికి ధైర్యం మరియు సహాయం అందిస్తాయని గ్రామ పెద్దలు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ, “మన గ్రామానికి ఇలాంటి సేవాభావం కలిగిన నాయకుడు ఉండటం గర్వకారణం” అని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగించాలని కోరుతూ సర్పంచ్‌కు తమ మద్దతును తెలియజేశారు.

